# యుగ శిల్పి సంగీతము


## (మొదటి భాగము)

## Yuga Shilpi Sangitam (Part I)

(Telugu)

సంకలన కర్త

**బ్రహ్మవర్చస్**



ప్రచురణ :

**గాయత్రి చేతన కేంద్రం**

అశ్విని హౌస్ వెనుక, హెచ్.పి.రోడ్,

మూసాపేట, హైదరాబాదు - 500 018.

ఫోన్ : 040-23700722, 09392506888

E-mail: gckhyderabad@yahoo.com

Book Name :
**Yugashilpi Sangeetham (Part I)**

**Language :** Telugu

**Book Code :** TL 122

**Author :**
Sri Brahma Varchas

**Translated by :**
South India Zone, Shantikunj

**Edition :** 3rd

**Month & Year :** August, 2009

**Copies :** 5,000

**Price :** Rs. 10-00

**Publishers :**
Yugnirman Yojana Press
Gayatri Taphobhoomi, Mathura - 281003 (U.P.)
Ph: 0565-2530128, 2530399

**Zonal Office :**
Gayatri Chetna Kendra,
Near Aswini House, Bharat Nagar Bus Stand, H.P. Road, Moosapet,
Hyderabad - 500 018 (A.P.)   E-mail : gckhyderabad@yahoo.com
Ph : 040-23700722, 09392506888, Fax : 040-23703430

**Andhra Pradesh Centres :**
Gayatri Shakti Peeth, Narakoduru. Ph : 0863-2534440, 9949111175
Yug Shakti Gayatri Kendra, Vijayawada. Ph : 0866-6616570, 9394863262
Yug Shakti Gayatri Kendra, Vizag. Ph : 9393105427, 9949173022
Gayatri Pragya Peeth, Goshamahal, Hyd. Ph : 040-24617643, 9393002165

**Head Office :**
Gayatri Teerth, Shantikunj,
Haridwar, Uttarakhand - 249411
Ph: 01334-260602, 260403, Fax : 01334-260866
E-mail : south@awap.org   Website : www.awgp.org  www.dsvv.org

## విషయసూచిక


| నెం. | పేరు | పేజి నెం. | నెం. | పేరు | పేజి నెం. |
|---|---|---|---|---|---|
| 1. | గురురూపం-గురు ప్రాణం | 4 | 22. | ఇపుడీ నవయుగ గంగోత్రి | 26 |
| 2. | నీవే ఆధారము సద్గురు | 5 | 23. | యుగం నిన్ను పిలుస్తుంది | 27 |
| 3. | శతకోటి ప్రణామం | 6 | 24. | సాగరా సోదరా సాగరా | 28 |
| 4. | మన ముంగిలి ఊడ్చునే లేదు | 7 | 25. | నీ ప్రేమెంతో పొందామమ్మా | 29 |
| 5. | ఆలపించు ఆలపించు | 8 | 26. | అమ్మా ఈ ఒక్క వరమే ఇమ్మా | 30 |
| 6. | మనిషే దేవుడౌతాడు | 9 | 27. | బలిదానానికి సిద్ధం కావోయ్ | 31 |
| 7. | మహిమాన్వితమగు గాయత్రి | 10 | 28. | నిజం-నిజం యీ జగతే | 32 |
| 8. | గాయత్రీ మహా మంత్రముతో | 11 | 29. | దేశానికే, మనము | 33 |
| 9. | నడిచెమమ్మా జగత్ జనని | 12 | 30. | పద పద స్నేహితుడా పద | 34 |
| 10. | దీప యజ్ఞ పర్వమూ వచ్చిందీ | 13 | 31. | జీవన మార్గంలో వెలుగును నింపె | 35 |
| 11. | సర్వే భవంతు సుఖినః | 14 | 32. | విశ్వాసమునే జ్యోతిగ చేసే | 36 |
| 12. | మాతృ భూమిపై శపథం చేసి | 15 | 33. | చుక్కల మధ్యా చంద్రుని నుండీ | 37 |
| 13. | ఎగరాలి ధర్మ ధ్వజమా | 16 | 34. | మహాకాలుని  రథమే కదిలే | 38 |
| 14. | ఓ ఋత్విజ వరులారా | 17 | 35. | జయం జయం జయ | 39 |
| 15. | అమ్మా కృపను చూపుమా | 19 | 36. | గాయత్రీ స్తవనము | 40 |
| 16. | హే గాయత్రీ మాతా నీలో | 20 | 37. | గాయత్రీ హారతి | 41 |
| 17. | కదలి రండి కదలి రండి | 21 | 38. | గాయత్రీ చాలీసా | 42 |
| 18. | భారతదేశం మా ప్రాణం | 22 | 39. | యజ్ఞమహిమ | 44 |
| 19. | భారతదేశం మా దేశం | 23 | 40. | జయఘోష | 45 |
| 20. | నీ హృదయంలో వేదన ఎంతో | 24 | 41. | ఢప్లీ నేర్చుకోవటానికి ఐదు షరతులు | 46 |
| 21. | తీర్చలేని ఋణములే | 25 | | | |

# గురు రూపం - గురుప్రాణం

గురురూపం, గురుప్రాణం, గురుశరణం, గురధ్యానము
గురులేనీ జీవనము శూన్యమే శూన్యమూ... ప్రభూ..
॥గురు రూపం॥

గాయత్రీ మంత్రములో నీ రూపమే ఉంది
జీవనమే ధన్యముగా నీ స్మరణలో ఉంది
కలకాలం నిలవాలి శక్తి రూపమై...ప్రభూ...
॥గురు రూపం॥

మానవ జీవనమే ఒక వరదానముగా
ఆదర్శ జీవనమై నిలవాలి శాశ్వతమై
అందులకై నీ స్మరణ, ధన్యమే ధన్యమూ... ప్రభూ...
॥గురు రూపం॥

నారాయణ రూపముగా, వెలసిన మన గురువూ
శ్రీరామ శర్మగా, వెలసిన మన గురువూ
అవతార పురుషుడవై, మార్గాన్ని చూపించు
హృదయములో దివ్యవ్వెవుగా, వెలసి కాపడవా... ప్రభూ....
॥గురు రూపం॥



# నీవే ఆధారమూ సద్గురు

నీవే ఆధారమూ
సద్గురు నీవే ఆధారము ॥...నీవే ఆధారమూ...॥

మా జీవితముల నీవు దొరకకనే,
మనసుల దొరకదుగా ప్రశాంతి,
అంతట వెదుకుచున్నాము సద్గురూ ॥...నీవే ఆధారమూ...॥

నీ ఆదరణే దొరుకను మాకని,
ఎదురీదుచున్నామూ ఏదోవిధమూగా,
ఒడ్డుకు చేర్పించవా సద్గురూ ॥...నీవే ఆధారమూ...॥

ఓ ప్రభూ నీవే అన్ని రూపముల,
కాపాడరావా భవసాగరమున,
ధార్మికుడన నీవే సద్గురూ,
ఉదారుడన నీవే ॥...నీవే ఆధారమూ...॥

నీ ముంగిటికే వచ్చిన మమ్మూ,
దుఃఖ రహితముగా ఉద్ధరింపుమా,
దాసుల మొర వినుమా సద్గురూ, ॥...నీవే ఆధారమూ...॥

అంధకారమే అలిమిన జగతిన,
కాంతి కిరణమే పొందగల్గితిమి,
నీ వాకిట చేరాము సద్గురూ ॥...నీవే ఆధారమూ...॥

## శత శత కోటి ప్రణామం

శత శత కోటి ప్రణామం, సద్గురు మీకు ప్రణామం,
మేము విచ్చేశాము మీ సన్నిధికీ,
ప్రతిభావంతులుగా చేయుమందరిని
హే కరుణామయి ధామం

॥...సద్గురు...॥

హృదయంలో జ్ఞాన దీపం వెలిగించు,
మనసులో శ్రద్ధా భావం కలిగించు,
పూర్తి కావాలి మా పనులు

॥...సద్గురు...॥

జనహితం కావాలీ మా శుభ కర్మలు,
మానవులంతా మనకు ప్రియంబు,
సేవా చేస్తాము నిష్కామం

॥...సద్గురు...॥

మాయా చీకటినీ పారద్రోలించు,
అంతర జ్యోతినఖండంగా వెలిగించు,
మా హృదయంలో నిండిపో

॥...సద్గురు...॥





## మన ముంగిలి ఊడ్చనె లేదూ

మన ముంగిలి ఊడ్చనె లేదూ, భగవంతుడెలా వస్తాడూ,
మురికి పేరుకొని ఉన్నాది, భగవంతుడెలా వస్తాడూ...

॥...భగవంతుడెలా...॥

మన హృదయం ద్రవించలేదూ, ఇతరుల దుఃఖం చూసీ,
సహాయం చేయనె లేదు, దారి తప్పిన వారెవరికీ,
కరుణా లేశమైన లేనె లేదు...

॥...భగవంతుడెలా...॥

హృదయం లోపల చూడూ, ఈశ్వరుడే ఉంటాడూ,
ప్రతి ప్రాణిలో పరమేశ్వరుడూ, తప్పక తానుంటాడూ,
శ్రద్ధా మనస్సు పిలవనిచో...

॥...భగవంతుడెలా...॥

నిర్మల మనస్సు తోనె రాముడు, శబరి ఇంటికి వచ్చాడు,
సూరదాసుని నడిపించాడూ, విదురుని ఇంటా భుజించాడూ,
దీనిని మనము విచారించలేదు...

॥...భగవంతుడెలా...॥

## ఆలపించు ఆలపించు

ఆలపించు ఆలపించు, మహామంత్ర మాలపించు,
విశ్వామిత్ర మంత్ర ద్రష్టా, విశ్వ ప్రేమ మదిలో నింపు
॥...ఆలపించు...॥

గాయంతం త్రాయతె ఇతి, గాయత్రీ అంటూ,
ఋషులు పలికిన మంత్రం, సన్మార్గం వైపు నిన్ను
నడిపించే మంత్రరాజం
॥...ఆలపించు...॥

మంత్రం అంటె యాచన కాదూ, ఆచరించే కర్మయోగం,
మంత్రాలకు హృదయం నిలయం, పెదవులతో పనికాదోయి
॥...ఆలపించు...॥

పవనంలా హాయి గొలుపుతూ, సూర్యునిలా వెలుగిస్తూ,
వృక్షంలా పండ్లిస్తూ, జీవయాత్ర సాగిస్తూ
॥...ఆలపించు...॥

మంత్రఫలం నీ సొత్తై, ప్రాణులంతా నీ వారై
వేదమాత నీ తలపై, ఆశీస్సులు చల్లాలంటే
॥...ఆలపించు...॥



## మనిషే దేవుడు అవుతాడు

మనిషే దేవుడు అవుతాడు, భూమే స్వర్గం అవుతుంది,
ఇదే మా సంకల్పం,
ఆలోచనలలో మార్పునుతెచ్చే, ఉద్యమమే యుగనిర్మాణం,
ఇదే మా సంకల్పం
॥...ఇదే మా సంకల్పం...॥

ద్వేషము కల్లా, కపటములుండవు, అంతరించును అవినీతియు,
అందరు సుఖ శాంతులతో సహాయ, సహకారాలూ చేస్తారూ,
ప్రేమతో అందరూ ఒకటై ఉంటారు, చూపును గౌరవం పరస్పరం
॥...ఇదే మా సంకల్పం...॥

హిందూ, ముస్లిం, క్రైస్తవ సిక్కులనే, భేదభావములె దూరం ఔను,
ఒకే పరమాత్ముని పుత్రులం, మనము అంతా సోదరులం,
మనము అంతా సమానమే, జగదీశ్వరుని కుమారులం
॥...ఇదే మా సంకల్పం...॥

సదాచారమే మనదిగ చేకొని, పరమాత్మునికి సహాయపడదాం,
అనాచారమే అంతము చేసి, ఉదార నైతిక గుణములు గొందాం,
నిరాడంబర జీవితం ఔను, అందిరలో దీపించు సుజ్ఞానం
॥...ఇదే మా సంకల్పం...॥

## మహిమాన్వితమగు గాయత్రీ

మహిమాన్వితమగు గాయత్రీ, మహా మంత్రమిది జపియించు,
సద్భావములు సదాలోచనలు, శ్రద్ధాశక్తులు ఆర్జించు
॥...మహిమాన్వితమగు...॥

స్వాధ్యాయముతో సత్సంగముతో, సన్మార్గములో పయనించు,
స్వార్థము వీడి సమాజ సేవకు, సమయము తప్పక వినియోగించు
॥...మహిమాన్వితమగు...॥

సద్విచారమే గాయత్రీ అని, సతతము మదిలో ధ్యానించు,
సత్యము, శివము, సుందరమైన, సవితాశక్తిని పూజించు
॥...మహిమాన్వితమగు...॥

సౌభ్రాతృత్వము స్నేహభావముతో, సహ జీవనమూ సాగించు,
సమైక్య భావం మదిలో దాల్చి, సదాశయాలను సాధించు
॥...మహిమాన్వితమగు...॥





## గాయత్రీ మహా మంత్రముతో

గాయత్రీ మహా మంత్రముతో, జీవితమే పాపముక్తమగును,
సుందరము సుఖం అవుతుంది జీవితము, గాయత్రి మంత్రము
జపియించూ,

ఓం భూర్భువః స్వః, ఓం భూర్భువః స్వః, ఓం భూర్భువః స్వః

ఈ మంత్రము మంగళకరము, సద్బుద్ధిని పెంచునట్టిది,
ప్రతిసాధకుని జీవితములో, నవజ్యోతిని వెలిగిస్తుంది,
కష్టాలను పోగొడుతుంది....
సాధన చేయి తనువు మనస్సుతో సంతాపములు హరించును
॥...సుందరము...॥

వేదములే గానము చేసే, ఋషి మునులే దీనిని చేసే,
అవతార పురుషులు కూడ, శ్రద్ధతో శిరస్సులు వంచే,
అందరి కోర్కెలు నెరవేరె...
కలియుగములో దీనిని జపించు, అభిశాపములన్నీ హరించును
॥...సుందరము...॥

మీకే చెప్పాలని వచ్చాము, ఋషి సందేశము తెచ్చాము,
ఉజ్వల భవిష్యత్తు కోసం, జనుల అందరికి ఇచ్చాము,
జీవితాన్ని ధన్యము చేశాం....
నిన్నే చూసి ప్రసన్నమగు మాత, సతతము నీవు జపియించు
॥...సుందరము...॥

## నడిచెమమ్మా జగత్ జనని

నడిచెమమ్మా జగత్ జనని, నీయొక్క ఆదేశముపై,
చింతలేదు మునిగిపోతాము లేదా, చేరుతాం ఒడ్డుపై
॥...నడిచెమమ్మా...॥

గురుదేవుల పని చేస్తాము, మాకు ఆ శక్తినివ్వమ్మా,
పీడితుల అసహాయుల సేవలో, మాకు అనురక్తినివ్వమ్మా,
సమర్పిస్తాము ప్రతి సుఖము, అసహాయులందరికై
॥...నడిచెమమ్మా...॥

కనికరించుము అమ్మా, సహజ సంవేదన మేల్కొనే,
వదిలి వేయాలమ్మా మమ్ము, సంకీర్ణ స్వార్థములై,
తిరిగి గౌరవము పొందెదము, ఈ సత్సంస్కారములపై
॥...నడిచెమమ్మా...॥

ఈ సంస్కృతి సంరక్షణకు, మనమే వివేకానందులము,
వందా వైరాగి కంటే, మనము తక్కువేమీ కాదు,
అందరు అభినందిస్తారు, ఆ పంచప్యారిలపై
॥...నడిచెమమ్మా...॥



## దీప యజ్ఞ పర్వమూ వచ్చిందీ

దీప యజ్ఞ పర్వమూ వచ్చిందీ,
రండి జీవితాన్ని ధన్యము చేసుకోండి
॥...రండి జీవితాన్ని ...॥

పుణ్య హిమాలయము నుండి ఋషులు మునులు వచ్చే,
పరమాత్ముని సందేశము తెచ్చే,
అమూల్యమైన ఆశీస్సులు అందుకోండి
॥...రండి జీవితాన్ని ...॥

యజ్ఞదేవుడే వస్తున్నాడు,
మనకై భాగ్యము తెస్తున్నాడు,
మనోవాక్కాయములు నిర్మలం చేసుకోండి
॥...రండి జీవితాన్ని ...॥

దేవతా శక్తులు ఒక్కటై వస్తున్నాయి,
రాక్షస శక్తులు పారిపోతున్నాయి,
భూమినే స్వర్గంగా మార్చుకోండి
॥...రండి జీవితాన్ని ...॥

శాంతికుంజ్ నుండి అలయే ఎగసే,
ఈ శక్తి కుంజముతో అందరూ కలిసే,
భవిష్యత్తును ఉజ్వలము చేసుకోండి
॥...రండి జీవితాన్ని ...॥

## సర్వే భవంతు సుఖినః

సర్వే భవంతు సుఖినః సర్వే సంతు నిరామయః
సర్వే భద్రాణి పశ్యంతు, మా కశ్చద్దుఃఖ మాప్నుయాత్

నా భరత భూమి నిండా, సద్భావనా సుమాలే,
సర్వే భవంతు సుఖినః, ప్రార్థనా సురభిలాలే,

॥ ...నా భరత...॥

ఋషులు చూశారు నాడూ, విశ్వమానవుని రూపం,
జీవులన్నింటిలోనా, కనుగొనిరి తమ స్వరూపం
ప్రకృతినడిగారు వారు, సర్వ జీవాళి క్షేమం,
విశ్వమే ఒక కుటుంబం, స్వచ్ఛ సౌహార్ద భావం

॥...సర్వే భవంతు...॥

అజ్ఞాత భావనలతో, బాధ పడకూడ దెపుడూ,
దుఃఖ క్లేశాలతోనూ, ధైర్యమును వీడరాదూ,
సుఖ, దుఃఖ భావనలనూ, పంచుకోవాలి ఎపుడూ,
పరుల వేదనల చూచీ, స్పందించు భావరాగం

॥ ...సర్వే భవంతు...॥

నా భూమి జగతినిండా, సద్గురువు ఖ్యాతినందే
ప్రేమ భావాల పంచే, సద్ భావనల సారమిచ్చే
పురుషార్థమన్న నాదం, జ్ఞాన విజ్ఞాన వేదం,
ఆధ్యాత్మ భౌతికాలా, సంగమం భరత దేశం

॥ ...సర్వే భవంతు...॥

వ్యసనాలు మోసవృత్తీ, ఆడంబరాల నుండీ,
పొందేది ఎపుడు ముక్తీ, భవితకై ఏది ఆర్తీ,
అనివార్యమాయె చూడూ, ఆలోచనా క్రాంతి నేడు,
స్వీకారమాయె చూడూ, సప్త క్రాంతీయ విధులు

॥ ...సర్వే భవంతు...॥



## మాతృ భూమిపై శపధం చేసి

మాతృ భూమిపై శపధం చేసి, ముందుకు సాగర సైనికా,
భరతమాత ఖ్యాతిని వివరించే, నూత్న గాథ వినిపించూ,
ఋణాన్నీ తీర్చుకునేందుకే నడు, వినూత్న భాగ్యమందుకొని నడు,
దిగ్విజయ పర్వమేతెంచెను, ఈ తరుణం జారిపోనివ్వకు

॥...భరత మాత...॥

దేవ సంస్కృతిని ప్రతి ఇంటా, స్థాపించాలిపుడు,
ప్రాణాలైనా త్యాగం చేద్దాం, భయపడమసలిపుడు,
భారతమాత సుపుత్రుడా నీవు, రావాలి మును ముందుకు,
సంస్కృతినే గెలిపించాలి, నీ సాహసములు చూపు,
సంస్కృతి నిలిపే సమరములోన, బలిదానానికి వెరవకు

॥...భరత మాత...॥

మహాకాలమే పలికిందదిగో, మహాక్రాంతికాహ్వానం,
ఆ పిలుపును సఫలం చేసేందుకు, చేసామందరు శపధం
గడప–గడపకీ పిలుపు చేరగా, చేయాలందరు యత్నం,
దైవ కార్యమిది సాధించాలి, వదలాలిక సంకోచం,
భూమి అంతటా ప్రజా వాణిని, వినిపించాలీ అందరము

॥...భరత మాత...॥

నిప్పులు కురిసే కాగడదాల్చి, జాగృతి శంఖం పూరించు,
భారత జాతికి గత  ఘన కీర్తిని, మళ్ళీ కలిపించు,
అత్యాచారము అవినీతులను, నేడు తరిమికొట్టు,
దేవదూత విచ్చేశాడంటూ, నిర్భయంగా చాటు,
గమ్యం చేరగ పదవోయ్ ముందుకు, యుగ నిర్మాతవు నీవు

॥...భరత మాత...॥

## ఎగరాలి ధర్మ ధ్వజమా

ఎగరాలి ధర్మ ధ్వజమా, తాకాలి దివిని భువిని,
నీ సౌరభమ్ము లెగసి, నిండాలి విశ్వమంతా. ॥..ఎగరాలి..॥

విశ్వ జీవానివమ్మా, విశ్వ గర్వానివమ్మా,
ఉజ్వల భవితకు నీవే, ఆధార భూతమమ్మా,
ఉల్లాసమందెములే, నిన్ను అనుసరించెదములే ॥..ఎగరాలి..॥

వ్యాపించే విషము నేడు, నేలపై నింగి పైనా,
మా ఆశలన్నీ నిలిచే, ఈ ధర్మ ధ్వజము పైనే,
చీకటిని మింగు మరణం, తేగలదు ఉదయ కిరణం. ॥..ఎగరాలి..॥

రానున్న కాలమందు, కాలుష్య ముండబోదు,
సరళమౌ జీవితమ్ము, మరుజన్మ భ్రమలు తొలగు,
కర్మ ఫలమంది జగమే, నీ గౌరవాన్ని నిలుపు. ॥..ఎగరాలి..॥

యుగశక్తి మేల్కొనాలీ, ప్రతి వ్యక్తి మేల్కొనాలీ,
మరి ఒక్కసారి మనలో, సద్ వృత్తి మేల్కొనాలి,
ఔదార్య గుణము మళ్ళీ, వెల్లి విరియాలి హృదిలో. ॥..ఎగరాలి..॥

చైతన్య కాంతి విరిసీ, ఆర్తినంతటను పంచీ,
ప్రవహింపజేయు ఇలపై, విశ్వ సంక్షేమ గంగా,
ఇక జారబోదు ఎపుడూ, దుర్బలుని కంటనీరు. ॥..ఎగరాలి..॥





## ఓ ఋత్విజ వరులారా, రండి యజ్ఞము చేయండీ

ఓ ఋత్విజ వరులారా, రండి యజ్ఞము చేయండీ,
యశమును కోరే శ్రోతల్లారా, యజ్ఞము చేయండీ,
యజ్ఞము చేయగ రారండీ, హవనము చేయగ రారండీ. ॥...ఓ ఋత్విజ...॥

దేవ వైద్యులతో కలిసి సరస్వతి, చేసెను యజ్ఞము ఆనాడు,
దేవ గణములే తృప్తి చెందగా, యజ్ఞభాగమే చేయించెను,
దేవేంద్రునికి యజ్ఞఫలముగా, శక్తి సంపదలు దక్కెను,
త్రిలోకమందు అతనికి సాటి, లేరన్నది ఆది సత్యము,
శక్తి సంపదలు పెంపొదించె, యజ్ఞము చేయండీ,
సోదరిమణులు మాతల్లారా, యజ్ఞము చేయండి.
।...యజ్ఞము చేయగ...॥

దేవతలందరు యజ్ఞము వల్లే, ఎన్నో వరాలు పొందారు,
ప్రబల పరాక్రమ సంపద పొంది, అజేయులై వెలుగొందారు,
అమోఘమైన వాక్ శక్తిని, అతులిత బలాన్ని పొందారు,
అనుపయమైన శ్రవణ శక్తిని యశోసంపదను పొందారు,
ప్రాణ పరాక్రమ మొందేటందుకు, యజ్ఞము చేయండీ.
ఆశా జీవుల్లారా రండి, యజ్ఞము చేయండి, ॥...యజ్ఞము చేయగ...॥

ఇంద్రుడు మొదలు దేవతలందరు, దివ్య జ్ఞానమును పొందారు,
ఓజో తేజములందారు సద్గతి, నొంది తరించారు,
దివ్య శ్రేష్టమౌ సంతతి పొంది, సద్గుణముల సాధించారు,
దివ్య లాభములు యజ్ఞము వల్లే, పొంది శ్రేష్టులయ్యారు,
దైవీ లాభము పొందేటందుకు, యజ్ఞము చేయండి.
పుత్రుల్లారా తండ్రుల్లారా, యజ్ఞము చేయండి.
॥...యజ్ఞము చేయగ...॥

యజ్ఞములోనా ఓషధులంది, యజ్ఞదేవుదానందించే,
ఇంద్రుడాదిగా దేవతలందరు, సోమమంది హర్షించిరి,
ఋషి ప్రణితమౌ మహా యజ్ఞమును, ఆచరించు ప్రతి మానవుడు,
దేవతలందరి కృపాపాత్రుడై, శక్తి సంపదలు పొందేనూ,
దివ్య కృపను సాధించేటందుకు, యజ్ఞము చేయండి.
ప్రబుద్ధులై జనులారా రండి, యజ్ఞము చేయండి,

॥...యజ్ఞము చేయగ...॥

యజ్ఞము వల్ల ప్రతి ఒక్కరికీ, మేలే జరిగి తీరాలి,
దుర్బుద్ధులు నశియించాలి, సద్చింతనయే నిర్మించాలీ,
మానవత్వమే రోధిస్తున్నది, ధైర్యము దానికివ్వాలి,
దైవీ సంస్కృతి పెంపొందించి, నవోల్లాసమును తేవాలి,
జీవితములలో ధన్యతనొందగ, యజ్ఞము చేయండి.
జాగృత ఆత్మ స్వరూపుల్లారా, యజ్ఞము చేయండి

॥.యజ్ఞము చేయగ...॥

నీవు ఈశ్వరుని ముద్దుబిడ్డవు, కర్తవ్యాన్ని మరవొద్దు,
స్వార్థము నిండిన దారులలోనా, ససమేమిరా నువు నడవొద్దు,
జన కళ్యాణము కోసము నీవు, నిరంతరము శ్రమియించాలి,
అంకిత భావము ఫలితము నీకు, రెండింతలుగా అందాలి,
సద్భావాలను పెంపొందించగ, యజ్ఞము చేయండి,
నవయుగ ప్రతిభుల్లారా రండి, యజ్ఞము చేయండి.

॥...యజ్ఞము చేయగ...॥





# అమ్మా కృపను చూపుమా

అమ్మా కృపను చూపుమా, అమ్మా దయను చూపుమా,
మానవ శరీరమిది, మానవత్వము నింపుమా.

॥...అమ్మా కృపను...॥

అగణిత విభూతులిమ్మా, నీవే సృజియించావు మమ్ము,
అన్నీ స్మృతిలో ఉన్నాయి, నిన్ను మాత్రం మరిచాము,
అన్ని వైపులా నిన్నే చూసేము, ఆ దృష్టి నింపమ్మా

॥...అమ్మా కృపను...॥

నీ కొంగుని వదలము, దారి తప్పి తిరిగేము,
కష్టాలన్నీ పొందాము, అలసి సొలసి పోయాము,
నీతి మార్గమున నడిచే, శక్తిని మాలో నింపమ్మా.

॥...అమ్మా కృపను...॥

బాధలు దుఃఖాలు, భూమి నుండి పారద్రోలేము,
నీ కలలన్నీ మాతా, నిజం చేసి చూపేము,
త్యాగము సాహసాలు, మాలోన నింపమ్మా.

॥...అమ్మా కృపను...॥

<u>ముక్తక్–</u>

తుమ్సే మానవ్ తన్ పాకర్ మా, మాంగ్ రహే హై యహ్ వరదాన్
దేశ, ధర్మ్, సంస్కృతి కే ఖాతిర్, హో జాయే హస్ హస్ బలిదాన్.

Final



## హే గాయత్రీ మాతా నీలో

హే గాయత్రీ మాతా నీలో, మహిమలు ఎన్నో ఉన్నాయి,
మహిమలు ఎన్నో ఉన్నాయి, లీలలు ఎన్నో ఉన్నాయి,
ఈ అద్భుత అతి సుందర విశ్వము, నీవే సృజియించావులే.
॥...హే గాయత్రీ మాతా...॥
నీవే సృష్టికి మూలము, నీవే పాలన శక్తివి,
పరివర్తనము చేసే చక్రము, పై నీదే అధికారము.
॥...హే గాయత్రీ మాతా...॥
సద్భావములకు మూలము, నీవే వివేక జ్యోతివి,
సత్కార్యముల మూలములో, నీదేలే సంచారము.
॥...హే గాయత్రీ మాతా...॥
నీవే అనాది గురుమంత్రము, క్రమశిక్షణకు ప్రతీకవు,
రామకృష్ణులకు శక్తినొసగేను, నీ యొక్క ఆధారము.
॥...హే గాయత్రీ మాతా...॥
నీవే వేదమాతవు, శక్తి ప్రగతి సుఖదాతవు,
మహా పాప భవ రోగములను, నివారించే ఔషధము.
॥...హే గాయత్రీ మాతా...॥
మాకు ఇవ్వు సుజ్ఞానము, సంజీవిని విజ్ఞానము,
సంస్కృతిని ఉద్ధరింప, చేసే జీవన మార్గము,
॥...హే గాయత్రీ మాతా...॥

Final



## కదలి రండి కదలి రండి

కదలి రండి కదలి రండి, ముందుకు వెళదాం,
వజ్రోత్సవ స్ఫూర్తితో, దివ్య ప్రభా ద్విపతితో.
॥...కదలి రండి...॥
శ్రీరామ శర్మా ఆచార్యుని, రామ బాణాలమయి,
ఇరవై ఒకటో శతాబ్దంలో, ముందడుగూ వేయగా.
॥...కదలి రండి...॥
అండగా అఖండదీపమే ఉండగా,
ఖండ ఖండ ఆంతరములు, ఎదురు లేదు మనకింకా.
॥...కదలి రండి...॥
కొండంతా గురుకృపా, వెన్నుకాయు చుండగా,
అందరము ఒకటై, యుగము మార్చివేయగా.
॥...కదలి రండి...॥

## భారత దేశం మా ప్రాణం

భారత దేశం మా ప్రాణం, విశ్వానికి తలమానికం,
సర్వసమున్నత దేశంగా, నా దేశమిలా ఎదగాలి,
॥...భారత...॥
బ్రాహ్మీమయమౌ తేజముతో, యిట సాధకులే వెలుగొందాలీ,
లోకహితమునూ, క్షాత్ర ధర్మమును, న్యాయవ్రతము నెరవేర్చాలీ,
ప్రకృతే బాటను తీర్చిదిద్దులే, నిండును మధుర వసంతం,
॥...భారత...॥
దేవీరూపము ధరించు మహిళలు, సుగుణ శక్తి సంపన్నులు,
అన్ని రంగముల సహకరింతురూ, సంఘ ప్రగతి సాధింతురూ,
సుగుణ గాథలే ప్రతిధ్వనించులే, నేడు దిగ్ దిగంతములూ
॥...భారత...॥
భారత యువకులు యజ్ఞనిరతులై, శూరవీరులవ్వాలీ,
సభ్య సంస్కృతీ, కర్మశీలతా, సదాచారముల నొందాలీ,
దేశభవితకూ అలాంటివారే, నిజమౌ దృఢ ఆధారం,
॥...భారత...॥
సమశీతలమౌ వాతావరణం, మేఘాలే కల్పించాలీ,
రసవంతమౌ ఔషధ ఫలములు, తమకు తామే పండాలీ,
యోగక్షేమములన్నీ యిలాగే, వుండాలీ సంసిద్ధం
॥...భారత...॥





## భారత దేశం మా దేశం

భారత దేశం మా దేశం, యీ నేలంటేనే మాకిష్టం,
తనువూ మనసూ జీవితమంతా, యీ నేలకే అంకితం.
॥...భారత దేశం మా దేశం...॥
యీ నేలపైనె పుట్టాడూ, దశరథనందన రాముడూ,
భగవద్గీతను పాడాడూ, యదుకుల భూషణ శ్యాముడూ,
ఈ గాథలను మరువము ఎపుడూ, చేసెదము అభివందనం.
॥...భారత దేశం మా దేశం...॥
రాజస్థానే ఆలపించెనూ, భారతదేశ గాథనూ,
స్వార్థ రహితమౌ గాంధీ త్యాగం, ఖ్యాతిని పెంపొందించెనూ,
మీరా వేదన గీతంలోనా, ఉన్నది సంస్కృతి చందనం
॥...భారత దేశం మా దేశం...॥
కీర్తి ప్రతిష్టలు పెంచారూ, తులసీ కబీరు సూరదాసులూ,
అర్జున భీష్మ అశోకవీరులూ, భగత్ లాంటి ధీశాలులూ,
యీ నేలలోని అణువు అణువునా, ఉన్నది వున్నత సంస్కారం.
॥...భారత దేశం మా దేశం...॥
అణువు అణువు ఒక మందిరమండీ, అణువణువున భగవానుడండీ,
యీ మృత్తికనే నుదుట ధరించీ, జయగీతాలే పాడండీ,
యీ నేలను మొలచిన ప్రతి తృణమూ, చేయు దేశ సంరక్షణం.
॥...భారత దేశం మా దేశం...॥

## నీ హృదయంలో వేదన ఎంతో

నీ హృదయంలో వేదన ఎంతో, తెలిసిందమ్మా యిపుడే,
ధరియించాము అందుకనే, యీ కాషాయపు వర్ణాన్ని,
॥...నీ హృదయంలో వేదన...॥

విశ్వమంతటా ఉగ్రవాదమే, వ్యాపించిందీ యిపుడూ,
మన అస్తిత్వం ప్రశ్నార్థకమై, భయపెడుతున్నది యిపుడూ,
ద్వేష జ్వాలలే నిండినవమ్మా, ప్రతి మనస్సులో నేడూ,
ఆ జ్వాలలో మండుతున్నది, యువతరమన్నది చూడూ,
వ్యాపించే ఆ జ్వాలల నుండి, మనమే కాపాడాలీ.
॥... ధరియించాము..॥

తపస్సు త్యాగం సందేశంగా, యీ వర్ణం నిలిచిందీ,
నవయుగ కిరణపు కాంతుల నేడూ, విశ్వానికి చూపిస్తుందీ,
చెడు భావనలను సోకనివ్వనీ, కవచంగా పని చేస్తుందీ,
అంధకారమున వెలుగులు చిందీ, దివిటీగా నడిపిస్తుందీ,
ఆశా దృక్కుల కాలం నిన్నే, అదిగదిగో చూస్తోందీ.
॥... ధరియించాము..॥

తపోబలముతో తపోనిష్ఠుడే, శక్తిని నిద్దుర లేపాడూ,
జగతిలోన ప్రతిచోటను అదియే, శక్తి వ్యాపించె నేడూ,
వ్యాపించిన ఆ దివ్యశక్తులను, వెంట తేవాలి నేడూ,
దేవ ప్రవృత్తుల అనుసంధింపంగ, నడుం కట్టవలె యిపుడూ,
సంఘ శక్తితో అసుర వృత్తుల, పొగరే అణగించాలీ,
॥... ధరియించాము..॥

యీ ధరిత్రికీ ఋషులేనాడో, జ్ఞానాన్నందించారూ,
వైభవ సంస్కృతి శాంతివ్యవస్థల, వరం ప్రసాదించారూ,
వారికి ఋణపడి వున్నవి ఎంతో, జగతిలోని అణువణువూ,
మన సంస్కృతిపై చేతనపైన, వారి ప్రభావం వుందీ,
యిపుడిక ఈ ఘన సంస్కృతి ధ్వజమే, జగాన ఎగరేయాలీ.
॥... ధరియించాము..॥





## తీర్చలేని ఋణములే

తీర్చలేని ఋణములే, ఈ పునాది రాళ్ళవీ,
మారిన యుగములే, సంస్థ భవనానికి,
॥...తీర్చలేని...॥

భవన శిఖరమ్మదే, నీకు వందించులే
నేలలో ఎక్కడో, నీవు దాగున్ననూ,
శక్తి వైరాగ్య పుంజము, నీవేనులే,
ఉన్నతాదర్శ సాధనల, శోధకులకు,
లేఖినేదైన వర్ణింప లేదెన్నడూ...,
॥...తీర్చలేని...॥

సంస్థ భవనాలు, గగనాల చుంబించిన
భూమిపై నిలచు, ఆధారమే మేరుగా,
సంస్థ భావాలు, విశ్వాస వ్యాపించిన.
కంట బడకుండా లోలోన ఉన్నారుగా,
ఫలముపై ఆశలేనట్టి మీ శ్రద్ధయే...,
శీతలమ్మైన నీడాయే మన సంస్థకూ,
॥...తీర్చలేని...॥

ఉన్నతమ్మైన యోగ్యతలు మీవేనులే,
ఈ ప్రపంచాన మీ సాటి లేరెవ్వరూ,
మరిచి పోలేని త్యాగమ్ము మీరేనులే,
తపము లోనైనా మీ పాటి మీరేనులే,
జీవితం అంకితం చేసి నిలిచారులే,
దీపకాంతుల్ని ఈ నేల పరచారులే.
॥...తీర్చలేని...॥

ఎవరు ఏ మన్న, మీ కొరకు పొంగేనులే,
అమర ప్రేమమ్ము, మీ తల్లిదెందమ్మునా,
ఇపుడు మీ కోసమే నేడు కురిసిందిలే,
గురుక్రుపే దివ్య, కరుణామృత ధారగా,
ధన్యమై పోయె మీ జీవితాలెంతగా,
ఇంక మీ గాథలే గగనమే పాడగా,
॥...తీర్చలేని...॥

# ఇపుడీ నవయుగ గంగోత్రీ

ఇపుడీ నవయుగ గంగోత్రీ, జ్ఞాన ధారలొలికించేనూ,
మా అందరి సంకల్పం ఒకటే, నవయుగాన్ని నిర్మిస్తాం
॥...మా అందరి సంకల్పం...॥
అలసి సొలసినా మానవీయతకు, విశ్వాసం గురు వందించే
పతితోద్ధారణకై శ్రమించీ, విజయము తాను సాధించే,
శక్తిని నిరతము మా కందించు, ఆధారముగా గురువుండే.
॥...మా అందరి సంకల్పం...॥
దీపంగా కొడిగట్టిన మేము, శక్తిని తిరిగి పొందాము,
అమర చిహ్నమౌ కాగడ దాల్చి, యుగ నిర్మాణం చేసేము,
అసురత్వాన్ని మట్టు పెట్టగా, ఆలోచన పదునెక్కిస్తాం
॥...మా అందరి సంకల్పం...॥
ధరాతలం నలుమూలలకెళ్ళి, గాలింపులు మేం చేపడతాం,
అన్యాయానికి అలసి సొలసిన, మొగ్గలన్నిటిని పూయిస్తాం,
శీతలమౌ గురుధ్యానమ్మనెడి, రసధారను మేమందిస్తాం.
॥...మా అందరి సంకల్పం...॥
నూతన జ్ఞాన భాస్కరడదిగో, తిమిరమ్మిక యిట రాదులే,
మానవ హృదిలో దైవత్వంతో, స్వర్గం ఇలకు దిగేనులే,
అంధకారమిది ఎంతైనా, సూర్యునికీ ఓటమి లేదులే
॥...మా అందరి సంకల్పం...॥





# యుగం నిన్ను పిలుస్తుంది

యుగం నిన్ను పిలుస్తుంది, నవయువకా లేవరా,
పోరుకు సన్నద్ధుడవై, విజయ భేరి మోగించగా,
॥...యుగం నిన్ను పిలుస్తుంది...॥
అవినీతి విస్తరించి, సమాజాన్ని కుదుపుతోంది,
తరాల సంస్కారాలను, దెబ్బతీయ కాచుకుంది,
సమాజమే కుములుతోంది, ఇకనైనా లేవరా.
॥...యుగం నిన్ను పిలుస్తుంది...॥
దుర్దశలో జగతి ఉంది, తల్లడిల్లిపోతుంది,
శిథిలామాయె పరిపాలన, నిధిని నష్టపోతుంది,
న్యాయానికి నోరుకుట్టి, వేసినారు చూడరా,
॥...యుగం నిన్ను పిలుస్తుంది...॥
వరకట్నం సమాజాన్ని, కొల్లగొట్టి వేస్తుంది,
అమాయకపు కన్యలను, బలిపశువుల చేస్తుంది,
రక్తంలో జవం లేక, నీవు నిలిచి వున్నావు.
॥...యుగం నిన్ను పిలుస్తుంది...॥
కాగడాను చేతబూని, అంధకారమెదిరించు,
సంస్కృతికి పదునుపెట్టి, కురీతులను మట్టుపెట్టు,
వీరుడవై పయనమవ్వు, సాధించగ విజయాన్ని,
॥...యుగం నిన్ను పిలుస్తుంది...॥

# సాగరా సోదరా సాగరా

సాగరా – సోదరా – సాగరా
యుగం నిన్ను పిలుస్తోంది,కాగడాను చేతబూని సాగరా,

ఒక విజయం సాధించి, స్వాతంత్ర్యం పొందాము,
కలనోన మునిగిపోయి, మన భాద్యత మరచాము,
ప్రీతి నీతి బాటలను, మరచిపోయి నిలిచాము,
ద్వేష ద్రోహ భావనలో, ప్రవీణులై పోయాము,
ఇప్పుడు నడచు దారి ఏది! ఏ దారి సరైనది,
ప్రమోదాన్ని విడిచి నేడు, క్రాంతి బాట నడవవోయ్ ॥...సాగరా...॥

దేహమందు తాత్సారం, మదిని హీన భావాలూ,
కనులు తెరచి చూడు ఇంట, చేరినారు చోరులు,
మానవ ఔన్నత్యాన్ని, మింగి వేసే క్షుద్రతలు,
కాఠిన్యము విస్తరిల్లి, సన్నగిల్లె స్నేహమే,
సభ్యత సంస్కారము, జనులలోన విరియాలి,
ఒక చక్కటి జవాబుతో, చెడును నీవు తిప్పి కొట్టు ॥...సాగరా...॥

మూఢత్వాన్నెదిరించి, విజ్ఞతతో మెలగాలి,
యజ్ఞ భావ మొందిమనం, శూద్రత నెదిరించాలి,
జనులలోన ఋషి భావన, విస్తరల్లజేయాలి,
ఆదర్శపు దారులలో, మనమంతా పయనిద్దాం,
సమయ అంశదానాలే, పరంపరగా నిలవాలి,
సూత్రధారులవ్వాలి, నవయుగ చైతన్యానికి ॥...సాగరా...॥

నేటి ఈ సమాజములో, కురీతులదే సామ్రాజ్యం,
నీతి బలం క్షీణించే, అవినీతి రాణించే,
కులమత, పేదా, గొప్ప, భేదాలతో నిండి పోయే,
స్నేహ భావ పూరిత, స్వాభావాలే కరువాయే,
మనమంతా జాగ్రత్తగా, మెలగవలయు తరుణమిదే,
మానవతను కబళించే, దానవతను ఎదిరించు ॥....సాగరా...॥



# నీ ప్రేమెంతో పొందామమ్మా

<u>ముక్తక్ :</u>
నీ ప్రేమెంతో పొందామమ్మా నీ వేదననిక తీర్చాలీ.
తల్లి ఋణాన్ని తీర్చిననాడీ మా భాగ్యాలే ఫలియించాలీ.
నీ వెతలోతు తెలిసిందమ్మా ఈ నిముసానే మాకంతా,
నీ గత వైభవమందిస్తాం, ఈ శపథం నెరవేరుస్తాం, ॥...నీ గత వైభవమందిస్తాం...॥

ఈ శపధాన్నే చేశారు, గురునానక్ రేదాసులూ,
పేద, ధనిక బేధాలను బాపి, జాతికి అంకితమయ్యారు,
సీతా రామమయంగా జగతని, చూశాడూ తులసీ దాసు
జగమంతా వెదకే పని లేదు, నీ లోనే ఉన్నానసలు,
రాముని వాణిని వినిపించాడూ... సంత్ కబీరుడు ఆనాడు.
॥...నీ గత వైభవమందిస్తాం...॥

రాణావీర ప్రతాప సింహుడూ, ఈ శపధాన్నే చేశాడు,
రణరంగంలో చేతకమెక్కి, వీర విహారం చేశాడు,
భగత్ సింగ్ పులిబిడ్డడు సైతం, ఈ శపధాన్నే చేశాడు,
ప్రాణాలను అర్పించెను కాని, విడలేదు దరహాసాన్ని,
ఉత్సాహంతో చేసేమమ్మా... నీ కోసం బలిదానాన్ని, ॥...నీ గత వైభవమందిస్తాం...॥

విశ్వమంతటా విహరించాడు, నాడు వివేకానందుడు,
వేద పతాకం రెప రెపలాడగ, ఘన సంస్కృతినే చాటాడు,
ఈ సంస్కృతి సౌరభమే ఎంతో, ప్రీతి జగతిలో ఆనాడు,
జగద్గురువుగా విలసిల్లింది, ప్రపంచ దేశాలన్నిటికి,
చందన గంధము కన్నా... నాయీ, సంస్కృతి పరిమిళమేనన్నా
॥...నీ గత వైభవమందిస్తాం...॥

వాగ్దానం నీ కిచ్చే మమ్మా, విశ్వమంతటా వ్యాపించేము,
ఎల్లరి మనసుల కష్టము బాపి, కంటి నీటిని తుడిచేము,
వెడలితిమి శాంతికుంజము నుండి, విశ్వశాంతియే మా లక్ష్యము,
గురుదేవుని సందేశమే ఇపుడిక, జగతిని శాంతిని పంచేను,
ఆశలేదు ఈ ధన సంపదపై...., శ్రమ సాధనలే మా సర్వమూ,
॥...నీ గత వైభవమందిస్తాం...॥

## అమ్మా ఈ ఒక్క వరమే ఇమ్మా

అమ్మా ఈ ఒక్క వరమే ఇమ్మా,
నీ తత్త్వము మాకు చాలు,

॥...అమ్మా ఈ ఒక్క...॥

జీవన మార్గము కంటకమైన, ఘోర ఆపదలు వలయమె అయిన,
కాని మిగిలిన ఆశ ఒకటే, ప్రతిక్షణము పదములను కదలనిమ్మా,

॥...అమ్మా ఈ ఒక్క...॥

సుఖమే కలిగిన దుఃఖమే కలిగిన, విశ్వాసములే కాదండనే కలిగినా,
యముడే వచ్చి గర్జన చేసినా, జీవితము స్వాభిమాను నిమ్మా,

॥...అమ్మా ఈ ఒక్క...॥

జీవన మందలి సంకటములలో, దుఃఖ కష్టములు దావానాలతో,
కణ కణమూ జ్వల్లిన చిన్నకాని, మోమున నవ్వే మాకు ఇమ్మా,

॥...అమ్మా ఈ ఒక్క...॥

కంటక పథముపై పడుటా లేచుటా, స్వాభావికమే గెలుపు ఓటములు,
లేస్తు లేస్తు పడుతూ లేచిన, గురువు యొక్క జ్ఞానమే ఇమ్మా,

॥...అమ్మా ఈ ఒక్క...॥





## బలిదానానికి సిద్దం కావోయ్

బలిదానానికి సిద్దం కావోయ్, దేశ సైనికా లేవోయ్,
ఫణం పెట్టిరీ దేశ గౌరవం, కాపాడాలీ లేవోయ్,
యిపుడే కాపాడాలీ లేవోయ్

॥...బలిదానానికి...॥

పౌరుష మెంతో నూరిపోసెనూ, భారతమాతే ఆనాడూ,
త్యాగ పథంలో ఎంతో ముందుకు, పయనించావూ ఆనాడూ,
నీలి నీడలూ కమ్మెను నీపై, ఎందుకిలా ఈనాడూ,
దేశం దోచుకుపోతున్నా, పెను నిద్దుర వీడేదెన్నడు,
కళ్ళు తెరచి జాతి చరిత, చదివేందుకు నేడూ లేవోయ్,
ఫణం పెట్టిరీ దేశ గౌరవం, కాపాడాలీ లేవోయ్

॥...బలిదానానికి...॥

విదేశీయులా మంత్ర జాలమే, దేశమంతటా కమ్మిందీ,
ప్రాంతం, స్వార్థం, మత మౌఢ్యాలుగా, దేశం చీలిపోయింది,
చిచ్చులు పెట్టీ అన్నదమ్ములను, విడదీసే వారున్నారూ,
ఐనా వారి ఎత్తుగడలను, అణచేవారే లేరూ,
అనుబంధాలు మమతలు నేడూ, కానరాకున్నాయి

॥...బలిదానానికి...॥

నేర రాక్షసుడు తన జెండానూ, ఎగరేస్తున్నాడూ,
తన సంస్కృతితో తానే, ఆటలాడుతూ ఉన్నాడూ,
హాహాకారం హత్యాదాహం, వ్యాపిస్తున్నాయి,
ఋషి సంతానం నీవైనా, యీ బద్ధకమేమిటీ?
పౌరుషాన్ని మళ్ళీ పొందాలీ, యువకా నిద్దుర లేవోయ్

॥...బలిదానానికి...॥

కన్నీరొలికిరి సూర్యచంద్రులూ, యింకి పోయింది సంద్రం,
నిద్దుర లేచీ రక్షించాలోయ్, ఓడిపోనీకు గౌరవం,
నూత్న భావాల క్రాంతిని లేవోయ్, పిలుపు నివ్వరా వేగం,
ఉదాసీనతను వీడి పఠించూ, అర్జున గీతా మంత్రం,

॥...బలిదానానికి...॥

## నిజం నిజం యీ జగతే ఇక మారునులే

మారునులే మారునులే,
నిజం నిజం యీ జగతే ఇక మారునులే,
యీ రోజో యిక రేపో జగతే మారునులే,
మారునులే మారునులే, జగతే యిక మారునులే, ॥...మారునులే...॥

నేలా నింగీ, అప్పుడిలాగే వుంటాయీ,
నీరూ నిప్పు గాలి, యిలాగే వుంటాయీ,
సూర్యచంద్రులూ, చుక్కలిలాగే వుంటాయీ,
ప్రకృతిలోని, రంగులిలాగే వుంటాయీ,
మనిషిలోనీ భావాలన్నీ, మరి మారునులే,
మనసే నిర్మలమై, యీ జగతే మారునులే, ॥...మారునులే...॥

ఆవిష్కరణల, క్రమమేలాగూ, ఆగదులే,
వైజ్ఞానిక సృజనీయత, యిక పెంపొందులే,
ఆయుధాలకై, పరుగులు, యికపై ఆగునులే,
ప్రజలకు యికపై, అవి సుఖశాంతులనిచ్చునులే
కష్టనష్టాలు, వుండని యుగమిది, వచ్చునులే,
దృఢమౌ నమ్మకమిదిలే, జగతే మారునులే ॥...మారునులే...॥

సంఘ బద్ధులౌ, సదాచారులౌ పౌరులు,
దుర్జనులౌ వారిని, ఎదిరించే వారలు,
ఆశ లేని కర్మాచరణను, చేసేవారు,
దురాచారమును నిరసించే, సన్మార్గులూ,
సదాచారమును, సమ్మానింతురు అందరూ,
జన కళ్యాణమ్మగులే, జగతే మారునులే, ॥...మారునులే...॥

ఆలోచించాలికపై, మనమూ కర్తవ్యం
అమరం లేదా, కావాలా క్షణక్షణమరణం,
కావాలి ఓటమిలేనీ, అపరాజితులం,
పీడిత మానవ జాతికి, కావాలీ హితులం,
యివ్వాలీ మనమంతా, ప్రభువుకు సహకారం
యీ రోజో యిక రేపో, జగతే మారునులే ॥...మారునులే...॥





## దేశానికే, మనము, ఉపయోగపడకుంటే

దేశానికే, మనము, ఉపయోగపడకుంటే,
నేల ఏమంటుందీ, నింగి ఏమంటుందీ,
॥...దేశానికే...॥

కలిసి పని చేయాలీ, దేశాన్ని దిద్దాలీ,
యిట పేరుకుని వున్న, మత్తు వదలించాలీ,
సరి ఐన సమయానా, నిదుర లేవని నాడు,
ఉదయమే మంటుందీ, పవనమే మంటుందీ,
॥...దేశానికే...॥

సుగంధాని కర్థం, పరిమళించు తత్వం,
కష్టాలు ఎన్నున్నా, నిలబడాలి నిత్యం,
పువ్వులాగే మనమే, నవ్వగలిగిన నాడు,
వేదనే మంటుంది, వనము ఏమంటుంది,
॥...దేశానికే...॥

స్వర్గ సుఖమిక చాలు, భువిపైకి రావాలీ,
చక్కని భావనలూ, యోచనలు కావాలీ,
జ్యోతిలాగే మనమే, కాంతి చిమ్మని నాడు,
తిమిరమేమంటుందీ, భువనమేమంటుందీ,
॥...దేశానికే...॥

## పద పద పద స్నేహితుడా పద

పద పద పద, స్నేహితుడా పద,
నేటియుగము మననే పిలుస్తుంది, దుఃఖాశ్రువులు తుడువ మంటుంది,
కష్టాల కడలిలో చిక్కిన, వారికి దారి చూపమంటుంది,
॥...పద పద పద...॥
ఈ నేల వీరుల జనని, ఇదే మహనీయుల వాణీ,
పుత్రులే అవమానించు చుండె, నేడు తమ కన్న తల్లిని,
చెప్పు లోకానికి ముందు నిలిచి, తల్లి గౌరవం కాపాడ వచ్చామనీ,
॥...పద పద పద...॥
శాస్త్రాలు గీతను చదివిన, ఖురాను చేతపట్టి వచ్చిన,
గ్రంథ సాహబుకు శిరము వంచిన, లేక బైబిలును హృదయాన దాల్చిన,
మానవత్వమే కావాలి ఓ భక్తుడా, రా వికసింప ఆనంద వనాన్నీ,
॥...పద పద పద...॥

1. బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి,
2. ణమో అరిహంతాణాం, ణమో సిద్ధాణాం, ణమో అయరిమాణాం,
   ణమో ఉవస్థాయాణాం, ణమో లొవి, సవ్వ సాహూణాం,
3. సదా సత్య నామ్ బోలో, సదా సత్య నామ్, సదా సత్య నామ్ బోలో, రామ్ -రామ్-రామ్,
4. అల్లాహ్ హు అక్బర్ ఇల్లాహ్, ఇల్లిల్లాహ్, మొహమ్మద్ రసూలిల్లాహ్,
5. Our father who are in heaven, we under the name Kingdom and Earth Amen.
6. వైష్ణవ్ జన్తో తేరే కహియేజీ పీర్ పరాయీ జాణీరే
7. ఓం భూర్భువః స్వః తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోనః ప్రచోదయాత్

ఈ మంత్రాలన్నీ ప్రేరణ ఇచ్చును, సన్మార్గములో నడవటానికి,
॥...పద పద పద...॥





## జీవన మార్గంలో వెలుగును నింపె

జీవన మార్గంలో వెలుగును నింపె, జ్యోతిని వెలిగించు జగదంబ,
హృదయ తిమిరము హరింపుమమ్మా, అపుడే నీ రూపము కనగలమమ్మా,
॥ ...జీవన మార్గంలో...॥
సూర్యుడే నీకు దివ్వె నిలిచే, చంద్రుడు నీకు నిచ్చె హారతి,
తారకలన్నీ దీపకలయ్యే, తిలకము దిద్దుచుండె భారతి,
నీదు మహిమ అగణితమమ్మా, మాటల పాటల పొగెదమమ్మా,
॥ ...జీవన మార్గంలో...॥
పూజను ఎరుగను ప్రణతులు ఎరుగను, వందనమెరుగను, ఓ యమ్మా,
మంత్రము తెలియదు తంత్రము తెలియదు, సేవా సాధనలు అసలెరుగనమ్మా,
॥ ...జీవన మార్గంలో...॥
నీవు అనంత సింధువువు, మేము అందులో ఒక బిందువుము,
మార్గము కనిపించుట లేదు, అంధులమైన సేవకులము,
చాలా కఠినము నీదు మార్గము, పడుతు లేస్తు ముందుకూ వెళదాం,
॥ ...జీవన మార్గంలో...॥

Final



## విశ్వాసమునే జ్యోతిగ చేసే

విశ్వాసమునే జ్యోతిగ చేసే, నిను యుగమే పిలిచిందీ,
నుదుట కాంతులే విరిశాయదిగో, సూర్య చంద్రులను మించి,
॥... సూర్య చంద్రులను..॥
ఎన్నో ఏండ్లు గడిచినా యింకా, చిమ్మ చీకటే వుందీ,
వినాశ భయము ఘడియ ఘడియకు, యింకా పెరుగుతు వుందీ,
ఆది శంకరుని సంస్కృతి మళ్ళీ, తీసుకు రావోయ్ లేవోయ్,
ప్రతి ఒక పౌరుని లోన, వివేకా- నందుని నువు కనుగొనవోయ్,
॥... సూర్య చంద్రులను..॥
బుద్ధుడ ! లేవోయ్ సాగుముందుకూ, భవ బంధనముల వీడీ,
నుదుటి కాంతులూ విరిశాయదిగో, సూర్య చంద్రులను మించి,
॥... సూర్య చంద్రులను..॥
అనాచారముల పడగ దించగా, పరశు రాముడా ! రారా !!
దేశ హితమునే లక్ష్యము చేసే, భామాషాహుడ ! రారా !!
కపట రీతులను ఎదిరించేందుకు, హరిశ్చంద్రుడా ! రారా !!
రాజకీయ దుశ్చర్యల బాపగ, గాంధీ నీ విటు ! రారా !!
॥... సూర్య చంద్రులను..॥
చుక్కానీ లేదిప్పుడు నావకు, దారి కానరాకుందీ,
విశ్వాసమునే జ్యోతిగ చేసి, నిను యుగమే పిలిచిందీ !!
॥... సూర్య చంద్రులను..॥

Final



## చుక్కల మధ్యా చంద్రుని నుండీ

చుక్కల మధ్యా, చంద్రుని నుండీ,
విముఖతలో, స్థిర చిత్తం నుండీ,
సమరంలో, జయనాదం నుండీ, ఓ మేధావీ!
అనువైన సమయం గుర్తించవోయీ! ॥...అనువైన సమయం...॥

క్షణక్షణ జీవన జలధారల, వేగం హెచ్చునులే,
వేగ భయంతో విశ్వాసం, క్షీణత నొందునులే,
వేగ ప్రవాహపు నావల నుండీ,
సజ్జన నిశ్చల హృదయం నుండీ,
విష నాశకమౌ ఔషధి నుండీ ॥...ఓ మేధావీ...॥

నలువైపుల యీర్ష్యాద్వేషాలూ, వ్యాపిస్తున్నాయీ,
సన్మార్గాన్నీ విఘాత దృష్టులే, కాటేస్తున్నాయీ,
ముళ్ళు వికసించు, సుమముల నుండీ,
అమ్మ కొంగులో, మమతల నుండీ,
పావన గురు పద, ధూళి నుండీ ॥...ఓ మేధావీ...॥

ఎచట చూసినా ఉన్మాదతలే, కనిపిస్తున్నాయీ,
తనువులు ఒకచోట వున్నా మనసులు, వేరైవున్నాయీ,
శిశిరంలోని వసంతం నుండీ, వేసవిలో జలపాతం నుండీ,
చందన గంధపు పవనం నుండీ, ॥...ఓ మేధావీ...॥

సుజన శీలమౌ వ్రతమును బూనీ, ముందుకు నడవాలీ,
వినూత్న సృష్టికి శుభ ఆహ్వానం, నీవే పలకాలీ,
ప్రమాదమన్నది యింక లేదులే, సింహనాదమిక వినిపించునులే,
వచ్చునులే ఆధ్యాత్మ చింతన, ॥...ఓ మేధావీ...॥

## మహాకాలునీ రథమే కదిలే

మహాకాలునీ రథమే కదిలే, రండి యాత్రకు పోదాం,
ఇది పరివర్తన వేళా, యుగ పరివర్తన చేద్దాం,
॥...మహాకాలునీ...॥
భూమ్యాకాశములు మారు మ్రోగెను, మహాకాలుని జయ ఘోషలతో,
మహాకాలుని నడకను చూసి, నీ తప్పులు తెలుసుకో,
పాప పతనములు పెచ్చు పెరిగెను, హాహాకారము మిన్నుమిట్టెను,
మహాకాలుని క్రోధ దృష్టికీ, అందరు గురి అవుతారు,
పాపవృత్తులను జన మనములా, రండి పారద్రోలుదాం,
॥...మహాకాలునీ...॥
పరివర్తన చక్రము తిరుగుతున్నది, అందరు మారే పోతారు,
పరివర్తన కానివారు అందరు, తమకు తామై నశించుతారు,
ఇక వంచన మోసము సాగదు, దోపిడి పీడన నిలవవు,
మహాకాలుని సైనికులు, లాలసత్వపు వలలో పడరు,
మ్రోగుచున్నది ఢమరుకము, అందరినీ మేలుకొల్పుదాం,
॥...మహాకాలునీ...॥





## జయం జయం జయ మహాకాలునకు

జయం జయం జయ మహాకాలునకు,
సదా జయం జయ మహా కాలునకు,
జయం జయం జయ జయం జయం,
॥...జయం జయం...॥
పాప తాపములు హరింప చేయును, తానే యుగ పరివర్తన చేయును,
ఆదిశక్తితో కూడిన వాడై, సృష్టి క్రమమునే మార్చి వేయును,
॥...జయం జయం...॥
నిదురించే వారిని మేల్కొలుపును, మేలుకొన్న వారిని ముందుకు నడుపును,
నడిచే వారిని పరిగెత్తించును, నిష్టాళువులలో ప్రేరణ నింపును,
॥...జయం జయం...॥
దైవత్వాన్ని మేలు కొల్పుకొనీ, భూమిని స్వర్గం చేయుటకై,
అందరిలో ప్రేమను నింపగా, సజ్జన మానస హంసులమై,
॥...జయం జయం...॥

# గాయత్రీ స్తవనము

యన్మండలం దీప్తికరం విశాలం, రత్న ప్రభం తీవ్రమనాది రూపమ్
దారిద్ర్య దుఃఖ క్షయకారణం చ, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్॥

యన్మండలం దేవగణైః సుపూజితం, విప్రైఃస్తుతం మానవ ముక్తి కోవిదదమ్
తం దేవదేవం ప్రణమామి భర్గమ్, పునాతు మాం తత్సవితుర్వేరేణ్యమ్॥

యన్మండలం జ్ఞానఘనం త్వ గమ్యం, త్రైలోక్య పూజ్యం త్రిగరణాత్మరూపమ్
సమస్త తేజోమయ దివ్యరూపం, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్॥

యన్మండలం గూఢమతి ప్రభోధం, ధర్మస్య వృద్ధిం కురుతే జనానామ్
యత్ సర్వపాప క్షయయారణం చ,పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్॥

యన్మండలం వ్యాధి వినాశదక్షం, యదృగ్ యుజుః సామసు సంప్రగీతమ్
ప్రకాశితం యేన చ భూర్భువః స్వః పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్॥

యన్మండలం వేద విదో వదన్తి, గాయన్తి యచ్ఛారణ సిద్ధసంఘాః
యద్యోగినో యోగజుషాం చ సంఘాః, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్॥

యన్మండలం సర్వజనేషు పూజితం, జ్యోతిశ్చ కుర్యాది హ మర్త్యలోకే
యత్కాల కాలాది మనాదిరూపం, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్॥
యన్మండలం విష్ణుచతుర్ముఖాస్యం, యదక్షరం పాపహరం జనానామ్
యత్కాల కల్పక్షయ కారణం, చ, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్॥

యన్మండలం విశ్వ సృజాం ప్రసిద్ధం, ఉత్పత్తి రక్షా ప్రళాయా ప్రగల్భమ్
యస్మిన్ జగత్ సంహరతే ఖిలం చం, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్॥

యన్మండలం సర్వ గతస్య విష్ణోః, ఆత్మా పరంధామ విశుద్ధ తత్వమ్
సూక్ష్మాన్త గైర్యోగ పథానుగమ్యం, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్॥

యన్మండలం బ్రహ్మ విదోవిదన్తి, గాయన్తి యచ్ఛారణ సిద్ధ సంఘాః
యన్మండలం వేదవిదః స్మరన్తి, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్॥

యన్మండలం వేద విదోపగీతం, యద్యోగినాం యోగపథాను గమ్మమ్
తత్సర్వవేదం ప్రణమామి దివ్యం, పునాతు మాం తత్సవితుర్వరేణ్యమ్॥





# గాయత్రీ హారతి

జయతి జయ గాయత్రీ మాతా ! జయతి జయ గాయత్రీ మాతా !
సత్‌మారగ పర్ హమే చలా వోజోహై సుఖదాతా ॥ జయంతి ॥

1. ఆది శక్తి తుమ అలఖ్ నిరంజన్ జగపాలన కర్త్రీ
దు:ఖ, శోఖ, భయక్లేశ కలహ, దారిద్ర్య దైన్యహంత్రీ ॥ జయతి ॥

2. బ్రహ్మరూపిణీ, ప్రణత పాలినీ, జగత్ ధాత్రి అంబే
భవ భయ హారీ, జనహితకారీ, సుఖదా జగదంబే ॥ జయతి ॥

3.. భయహారిణి, భవతారిణి అనఘే, అజ అనందరాశీ
అవికారీ అఘహరీ అవిచలిత అమలే అవినాశీ ॥ జయతి ॥

4. కామధేను సత్ చిత్ ఆనందా, జయ గంగా గీతా
సవితాకీ శాశ్వతీ శక్తి తుం సావిత్రీ సీతా ॥ జయతి ॥

5. ఋగ్, యజు, సామ అథర్వప్రణయినీ, ప్రణవమహామహిమే
కుండలినీ సహస్రార సుషుమ్నా, శోభా గుణగరిమే ॥ జయతి ॥

6. స్వాహా స్వధా శచీ బ్రహ్మణీ, రాధా రుద్రాణీ
జయ సతరూపా వాణీ, విద్యా, కమలా, కళ్యాణీ ॥ జయతి ॥

7. జననీ హమ్ హై దీన హీన, దుఃఖదారిద్‌కే ఘేరే
యదపి కుటిల కపటీ కపూత్ తవు బాలక్ హై తేరే ॥ జయతి ॥

8. స్నేహసనీ కరుణామయి మాతా! చరణ శరణ దీజై
బిలఖ్ రహే హమ్ శిశు సుతతేరే, దయాదృష్టి కీజై ॥ జయతి ॥

9. కామ, క్రోధ, మద, లోభ, దంభ, దుర్భావ ద్వేష హరియే
శుద్ధబుద్ధి నిష్పాప హృదయ, మనకో పవిత్ర కరియే ॥ జయతి ॥

10. తుం సమర్థ సబ్ భ్రాంతి తారిణీ తుష్టి పుష్టి త్రాతా
సత్ మారగ్ పర్ హమే చలావో జోహై సఖదాతా ॥ జయతి ॥

# గాయత్రీ చాలీసా

హ్రీం, శ్రీం, క్లీం, మేధా ప్రభా, జీవన జ్యోతి ప్రచండ ॥
శాంతి క్రాంతి జాగృతి ప్రగతి, రచనా శక్తి అఖండ ॥
జగత్ జనని మంగళ కరని, గాయత్రి సుఖదామ్ ॥
ప్రణవోం సావిత్రీ స్వధా, స్వాహా పూరన కామ్ ॥
భూర్భువః స్వః ఓం యుత జననీ । గాయత్రీ నిత కలిమల దహనీ ॥
అక్షర చౌబిస్ పరమ పునీతా । ఇనమే బసే శాస్త్ర శృతి గీతా ॥
శాశ్వత సతో గుణీ శతరూపా । సత్య సనాతన సుధా అనూపా ॥
హంసారూఢ సితంబర ధారీ । స్వర్ణకాంతి శుచి గగనబిహారి ॥
పుస్తక పుష్ప కమండలు మాల । శుభ్రవర్ణ తను నయన విశాలా ॥
ధ్యాన ధరత పులకిత హియ హో ఈ । సుఖ ఉపజత, దు:ఖ దురమతి ఖో ఈ॥
కామధేను తుమ్ సురతరుఛాయా । నిరాకార్‌కీ అద్భుత మాయా ॥
తుమ్హారీ శరణ్ గహై జో కోఈ । తరై సకల సంకట సోం సో ఈ ॥
సరస్వతీ లక్ష్మీ తుమ్ కాలీ । దిపై తుమ్హారీ జ్యోతి నిరాలీ ॥
తుమ్హారీ మహిమా పార వ పావై । జో శారద శతముఖ గుణగావై ॥
చార్ వేదకీ మాతు పునీతా । తుమ్ బ్రహ్మాణీ గౌరీసీతా ॥
మహామంత్రజితనే జగమాహీ కోవూ గాయత్రీ సమనాహీ
సుమిరత్ హియమే జ్ఞాన ప్రకాసై । ఆలస పాప అవిద్యా నాసై ॥
సృష్టి బీజ జగజనని భవానీ । కాల రాత్రి వరదా కల్యాణీ ॥
బ్రహ్మా విష్ణు రుద్ర సురజేతే । తుమ్ సో పావే సురతా తేతే ॥
తుమ్ భక్తన్ కీ భక్త తుమ్‌హారే । జననిహి పుత్ర ప్రాణతే ప్యారే ॥
మహిమా అపరంపార తుమ్హారీ । జయ జయ జయ త్రిపదా భయహారీ ॥
పూరితసకలజ్ఞాన విజ్ఞానా । తుమ్ సమ అధిక్ న జగమే ఆనా ॥
తుమహి జాని కఛుర హైన శేషా । తుమహి పాయ్ కఛుర రహైన క్లేశా ॥
జానత తుమహితుమహి హై జాఈ । పారస పరసి కుధాతు సుహాఈ ॥





తుమ్హారీ శక్తి దిపై సబ ఠాఈ । మాతా తుమ్ సబ ఠౌర్ సమాయీ ॥
గ్రహ నక్షత్ర బ్రహ్మాండ ఘనేరే । సబ్ గతివాన్ తుమ్హారే ప్రేరే ॥
సకల సృష్టికి ప్రాణవిధాతా । పాలక పోషక నాశక త్రాతా ॥
మాతేశ్వరీ దయావ్రత ధారీ తుమ్ సన్‌తరే పాతకీ భారీ ॥
జాపర కృపా తుమ్హారీ హోయీ । తాపర్ కృపా కరే సబ్‌కోయీ ॥
మంద బుద్ధి తే బుద్ధిబలపావే । రోగీ రోగ రహిత హై జావే ॥
దారిద మిటై కటై సబ్ పీరా । నాసై దుఃఖ హరై భవ భీరా ॥
గృహక్లేశ చిత చింతా భారీ । నాసై, గాయత్రి భయహారీ ॥
సంతతిహీన సుసంతతి పావే । సుఖసంపత్తి యుత మోద మనావే ॥
భూత పిశాచ సబైభయ ఖావే । యమకీదూతనికట నహి ఆవే ॥
జోసధవాసుమిరే ఛితలాయీ అఛత్ సుహాగ్‌సదాసుఖదాయీ
ఘర వర సుఖప్రద లహై కుమారీ । విధవార హే సత్యవ్రతధారీ ॥
జయతి జయతి జగదంబ భవానీ । తుమ్ సమ ఔర్ దయాలు న దానీ ॥
జో సద్గురు సోం దీక్షా పావే । సో సాధన్‌కో సఫల బనావే ॥
సుమిరన్ కరే సురుచి బడ్ భాగీ । లహైమనోరథగృహీ విరాగీ ॥
అష్టసిద్ధినవనిధికిదాతా సబ సమర్థ గాయత్రీ మాతా
ఋషిమునియతీ తపస్వి యోగీ ఆరత అర్థీ చింతిత భోగీ
జో జో శరణ్ తుమ్హారీ ఆవై । సో సో మన్ వాంఛిత ఫల పావై ॥
బల బుధి, విద్యా, శీల స్వభావూ । ధన, వైభవ, యశ, తేజ, ఉఛావూ ॥
సకల బఢే ఉసజే సుఖనానా । జో యహ్ పాఠకరే దరి ధ్యానా ॥
సకల బఢే ఉపజే సుఖనానా । జో యహ్ పాఠకరే దరి ధ్యానా ॥
యహ్ చాలీసా భక్తియుత, పాఠకరే జో కోయీ ।
తాపర్ కృపా ప్రసన్నతా, గాయత్రీ కి హోయ్ ॥
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహీ
ధియో యోనః ప్రచోదయాత్ ॥

# యజ్ఞమహిమ

యజ్ఞరూప ప్రభో హమారే, భావ ఉజ్జ్వల కీజియే ।
ఛోడ దేవే ఛల కపట కో, మానసిక బల దీజియే ॥

వేదకీబోలే ఋచాయే సత్యకోధారణకరే ॥
హర్షమేహో మగ్న సారే, శోక సాగర సే తరే ॥

అశ్వమేధాదిక రచాయే యజ్ఞ పర ఉపకారకో ।
ధర్మ మర్యాదా చలాకర్, లాభ దే సంసార్‌కో ॥

నిత్య శ్రద్ధా భక్తిసే యజ్ఞాది హమ కరతే రహే ।
రోగపీడిత విశ్వకే సన్తాప్ సబ్ హరతే రహే ॥

కామనా మిట్‌జాయె మన్‌సే, పాప అత్యాచారకీ ।
భావనాయే శుద్ధహోవే, యజ్ఞ సే నరనారి కీ ॥

లాభకారీ హో హవన్, హర్ జీవధారీ కేలియే ।
వాయు జల సర్వత్రహో, శుభ గంధకో ధారణకియే ॥

స్వార్ధ భావ మిటే హమారా, ప్రేమపథ విస్తారహో ।
ఇదన్నమమ కా సార్ధక ప్రత్యేక మే వ్యవహారహో ॥

హథ జోడ ఝుకాయ మస్తక్, వందనా హమ్ కర్‌రహే ।
నాథ కరుణా రూప కరుణా, ఆపకీ సభ్ పర్‌రహే ॥

ప్రభూ మానసిక బల్ దీజియే ॥ ॥యజ్ఞరూప ప్రభో ॥





# జయఘోష

| | |
|---|---|
| గాయత్రీ మాతా కి | జై |
| పరమపూజ్య గురుదేవుని కి | జై |
| పరమ వందనీయ మాతాజీకి | జై |
| యజ్ఞ భగవాన్ కీ | జై |
| వేద భగవాన్ కీ | జై |
| భారతీయ సంస్కృతి కీ | జై |
| భారత్ మాతా కీ | జై |
| ఏకమౌతాం | వివేకులమౌతాం |
| మేము బాగుపడతాం | యుగం బాగుపడుతుంది |
| జ్ఞానయజ్ఞపు ఎరక్రాగడా | నిరంతరం వెలుగుతుంది |
| జ్ఞానయజ్ఞపు జ్యోతి వెలిగించటానికై- | మేము ఇంటింటికి వెళతాం |
| నూతన సమాజం నిర్మిస్తాం | క్రొత్త రోజులు తెస్తాం |
| జన్మ ఎక్కడ | మనము పొందామో |
| అన్నమెక్కడ | మనము తిన్నాము |
| వస్త్రమెక్కడ | మనము కట్టాము |
| జ్ఞానమెక్కడ | మనము పొందాము |
| ఆ దేశమే | మా కొంతో  యిష్టం |
| దేశరక్షణ ఎవరు చేస్తారు | మేము చేస్తాం, మేము చేస్తాం |
| ధర్మ రక్షణ ఎవరు చేస్తారు | మేము చేస్తాం, మేము చేస్తాం |
| యుగనిర్మాణం ఎలా అవుతుంది | వ్యక్తి నిర్మాణంతో |
| తల్లి శిరుస్సు ఉన్నతమౌతుంది | త్యాగం, బలిదానంతో |
| నిత్యం సూర్యుని ధ్యానిస్తాం | మా ప్రతిభను పెంపొందిస్తాం |
| మానవులంతా | సమునమే |
| జాతి వంశములు | సమానమే |
| స్త్రీ పురుషులు | సమానమే |
| స్త్రీకి గౌరవం ఎక్కడో | సంస్కృతి ప్రగతి అక్కడే |
| మేల్కొన్నది సోదరా మేల్కొన్నది | నారీ శక్తి మేల్కొంది |
| మన  యుగ నిర్మాణ యోజన | సఫలమగుగాక  1-3 మార్లు |
| యుగ నిర్మాణ సత్సంకల్పములు | నెరవేరుగాక 1-3 మార్లు |
| యుగాధిపతి మహాకాలునికి | జై |
| 21వ శతాబ్ది | ఉజ్వల భవిష్యత్ |
| ఉజ్వల భవిష్యత్ కేంద్రం | శాంతి కుంజ్ హరిద్వార్. |
| వందేవేదమాతరం | |
| వందేదేవమాతరం | |
| వందేవిశ్వమాతరం. | ఓం శాంతిః శాంతిః శాంతిః |
| సర్వారిష్ఠ సుశాంతిర్భవతు | |

రండీ ! ఢప్లీ నేర్చుకుందాం !

## ఢప్లీ నేర్చుకోవటానికి ఐదు షరతులు

1. ఢప్లీ ఏ క్రమంలో నేర్పబడిందో దయచేసి ఆక్రమంలోనేవాయించండి. చేతులతో పట్టుకోవలసిన పద్ధతినీ, వాయించే ముద్ర మీ యిష్టం వచ్చినట్ట ఏ పరిస్థితులలోనూ మార్చవద్దు.
2. ప్రారంభంలో, వ్యక్తి గత అభ్యాస సమయంలో ఏ గతితో అభ్యాసం చేయమని చెప్పబడిందో దయచేసి ఆ పద్ధతితోనే వాయించండి, , లేకవీలయితే గతి కొంచెం తగ్గించండి. కానీ గతి పెంచవద్దు. గతి పెంచితే 'తాళ్' అభ్యాసములో సమస్య ఉత్పన్నం కావచ్చు.
3. ప్రారంభంలో చెప్పిన క్రమంలోనే అనుట, వాయించుట చేయండి. పైకి అనకుండా వయిస్తే క్రమం తప్పే ప్రమాదం ఉంది. అందువలన అనకుండా ఎప్పుడ కూడా వాయించవద్దు.
4. వ్యక్తి గత అభ్యాస సమయంలో కనీసం ఒకసారికి 20నిముషాలుచేయండి. కొద్దిరోజుల్లోనే ఢప్లీ అభ్యాసం పూర్తవుతుంది.
5. ఢప్‌లీని సుర్‌క్షితంగా, జాగ్రత్తగా కాపాడుకోండి. ఎక్కువ వదులుగా లేక ఎక్కువ బిగింపుగా ఉండవద్దు. ఢప్లీ పై పలుచని పొరను నేలను తాకుతూ ఉంచవద్దు. తిప్పి ఉంచండి. వాయించేముందు, చూచి, అవసరమైతే బిగింపుచేయండి.

తర్జనీ అనగా చూపుడు వేలు, మధ్యమ అనగా మధ్య వేలు,గూంజ్ అనగా వేళ్ళను కప్పులాగా చేసి ఢప్లీపై కొట్టడం, గుమక్ అనగా ఢప్లీపై చటికె వేయడం

### తాళ్ – దాదరా (విలంబిత్)

తాళం : ధా తిం తిం తా గే ధిం ధిం

| | | | |
|---|---|---|---|
| 1. | ధా | తర్జనీ + మధ్యమ + గూంజ్ | ఏక్ |
| 2. | తిం | తర్జనీ + మధ్యమ +గూంజ్ | ఏక్ |
| 3. | తిం | తర్జనీ + మధ్యమ | దో |
| 4. | తా | తర్జనీ +మధ్యమ | తీన్ |
| 5. | గే | తర్జనీ +మధ్యమ + గూంజ్, గుమక్ | చార్ |
| 6. | ధిం | తర్జనీ + మధ్యమ +గూంజ్, | పాంచ్ |
| 7. | ధిం | తర్జనీ +మధ్యమ +గూంజ్, | ఛే |

### విలంబిత్ తాళ్ దాదరా యొక్క తిహాయీ

తాళం: ధా తిం తిం ధా తిం తిం

| | | |
|---|---|---|
| 1. | తర్జనీ +మధ్యమ +గూంజ్ | ఏక్ |
| 2. | తర్జనీ + మధ్యమ | దో |





| | | |
|---|---|---|
| 3. | తర్జనీ + మధ్యమ | తీన్ |
| 4. | తర్జనీ + మధ్యమ + గూంజ్ | చార్ |
| 5. | తర్జనీ + మధ్యమ + మధ్యమ | పాంచ్ |
| 6. | తర్జనీ + మధ్యమ | ఛే |

**గానం అనే అమూల్య నిధినిచ్చి పరమాత్మ మనుష్యుని బాధలను నివారించాడు.**

### తాళ్ దాదరా మధ్యమ లయ

తాళం : ధా తా తీ ధా ధా తీ

| | | |
|---|---|---|
| 1. | తర్జనీ + గూంజ్ | ఏక్ |
| 2. | వేవలం తర్జనీ | దో |
| 3. | మధ్యమ + గుమక్ | తీన్ |
| 4. | తర్జనీ + గూంజ్ | పాంచ్ |
| 6. | కేవలము మధ్యమ | ఛే |

### దాదరా మధ్య లయ యొక్క తిహాయీ

తాళం : తా తా ్య ధా ధా ్య

| | | |
|---|---|---|
| 1. | తర్జనీ + మధ్యమ + గుమక్ | ఏక్ |
| 2. | తర్జనీ + మధ్యమ + గుమక్ | దో |
| 3. | ఖాళీ | తీన్ |
| 4. | తర్జనీ + మధ్యమ +గుమక్ | చార్ |
| 5. | తర్జనీ + మధ్యమ + గుమక్ | పాంచ్ |
| 6. | ఖాళీ | ఛే |

### తాళ్ కహర్వా విలంబిత్ లయ

తాళం : ధా ్య తి నా తీ న గ ఘా ధిం

అ బ

తర్జనీ మధ్యమ గూంజ్కేవల్ గుమక్

ఏ క

తర్జనీ మధ్యమ కేవల్ గుమక్

దో ఓ

తర్జనీ మధ్యమ తర్జనీ మధ్యమ గూంజ

చా ర

### తిహాయీ కహర్వా విలంబిత్ లయ

తాళం: తా తా ్య తా తా ్య తా

| | | |
|---|---|---|
| 1. | తర్జనీ + మధ్యమ + గుమక్ | ఏక్ |
| 2. | తర్జనీ + మధ్యమ + గుమక్ | దో |
| 3. | ఖాళీ | తీన్ |

| | | |
|---|---|---|
| 4. | తర్జనీ + మధ్యమ +గుమక్ | చార్ |
| 5. | తర్జనీ + మధ్యమ +గుమక్ | పాంచ్ |
| 6. | ఖాళీ | ఛే |
| 7. | తర్జనీ + మధ్యమ +గుమక్ | సాత్ |
| 8. | ఖాళీ | ర |

**తిహాయీ తాళ్ కహర్వా మధ్య లయ**

తాళం: క తి ట క టి ట క్ధా ్య నా

| | | |
|---|---|---|
| 1. | తర్జనీ + మధ్యమ + గుమక్ | ఏక్ |
| 2. | కేవలం తర్జనీ + మధ్యమ | దో |
| 3. | కేవలం తర్జనీ +మధ్యమ | తీన్ |
| 4. | తర్జనీ మధ్యమ + గుమక్ | ఏక్ |
| 5. | కేవలం తర్జనీ + మధ్యమ | దో |
| 6. | కేవలం తర్జనీ + మధ్యమ | తీన్ |
| 7. | తర్జనీ మధ్యమ + గుమక్ | ఏ |
| 8. | ఖాళీ | క |

**తాళ్ రూపక్**

తాళం : తీ తీ నా ధీ నా ధీ నా

| | | |
|---|---|---|
| 1 | తర్జనీ + మధ్యమ +గుమక్ | ఏక్ |
| 2. | తర్జనీ + మధ్యమ + గుమక్ | దో |
| 3. | కేవలం + మధ్యమ | తీన్ |
| 4. | తర్జనీ + గూంజ్ | చార్ |
| 5. | కేవలం మధ్యమ | పాంచ్ |
| 6. | తర్జనీ + గూంజ్ | ఛే |
| 7. | కేవలం మధ్యమ | సాత్ |

**తాళ్ రూపక్ తీ హాయీ**

తాళం : తా ్య తా ్య తా ్య

| | | |
|---|---|---|
| 1. | తర్జనీ + మధ్యమ + గుమక్ | ఏక్ |
| 2. | ఖాళీ | దో |
| 3. | ఖాళీ | తీన్ |
| 4. | తర్జనీ +మధ్యమ + గుమక్ | చార్ |
| 5. | ఖాళీ | పాంచ్ |
| 6. | తర్జనీ + మధ్యమ + గుమక్ | ఛే |
| 7. | ఖాళీ | సాత్ |